నాణ్యమైన పెసలకు రూ.8,682 మద్దతు ధర

పెసల కొనుగోలు కేంద్రం పరిశీలనలో డీసీఎంఎస్ చైర్మన్

పెసర్లను పరిశీలిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 19: జిల్లాలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెసల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ తెలిపారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన పెసల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. వివిధ మండలాల నుంచి రైతులు తీసుకొచ్చిన పంటను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ.. జిల్లాలో ఖమ్మం, వైరా వ్యవసాయ మార్కెట్లలో పెసల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాణ్యమైన పంటకు క్వింటాకు రూ.8,682 చొప్పున ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. డీసీఎంఎస్ మేనేజర్ సందీప్, డైరెక్టర్లు కుంచెపు వెంకటేశ్వర్లు, తోళ్ల కోటయ్య, మారుతి యట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార లోప పిల్లలపై పర్యవేక్షణ పెంచాలి

ఐసీడీఎస్ సీడీపీవో నిర్మలాజ్యోతి

మాట్లాడుతున్న సీడీపీవో నిర్మలాజ్యోతి

సత్తుపల్లి, సెప్టెంబర్19: అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గుర్తించిన పోషకాహార లోప పిల్లలపై సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పర్యవేక్షణ పెంచాలని కల్లూరు సీడీపీవో నిర్మలజ్యోతి అన్నారు. మాస్టర్ ట్రైనీ సీడీపీవో కనకదుర్గా ఆధ్వర్యంలో కల్లూరు గురుకుల పాఠశాలలో గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలను గుర్తించి వారిని శ్యామ్ మామ్ పిల్లలుగా పరిగణిస్తామన్నారు. ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ కొమ్మినేని బాబు, వరంగల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మహేష్ మాట్లాడుతూ శ్యామ్, మామ్ పిల్లలకు ప్రభుత్వ వైద్యులచే వైద్యపరీక్షలు నిర్వహించి వైద్యుల సలహా మేరకు అవసరమైన మందులు, అదనపు ఆహారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీవోలు రత్తమ్మ, మెహరున్నిస్సాబేగం, మహబూబ్‌అలీ, 5 మండలాల అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, 5 మండలాల పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్లు, సత్తుపల్లి, కల్లూరు ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ప్రసాద్, హరి పాల్గొన్నారు.

ఎంపీడీవో కు షోకాజ్ నోటీస్ జారీ.. సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

ముదిగొండ, సెప్టెంబర్ 19: విధుల్లో అలసత్వంగా వహించారని ఎంపీడీవో శ్రీధర్ స్వామికి షోకాజ్ నోటీస్ జారీచేసి, సీనియర్ అసిస్టెంట్ రాజపుత్ర బాలాజీ తోల్జ సింగ్‌ను సస్పెన్షన్ చేశారు. మండలంలో బుధవారం అదనపు కలెక్టర్ శ్రీజ పర్యటించగా ఎంపీడీవో సెలవు పెట్టకుండా విధులకు హాజరుకాలేదు. సీనియర్ అసిస్టెంట్ కొద్ది రోజులుగా విధులకు హాజరుకావడం లేదని సిబ్బంది తెలిపారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఆమె వీరిపై చర్యలు తీసుకోమని జడ్పీ సీఈవోను ఆదేశించారు. ఆమె ఆదేశాల మేరకు ఎంపీడీవోకు షోకాజ్ నోటీస్ జారీ చేసి, ఎలాంటి సమాచారం లేకుండా విధులకు హాజరు కాని సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెన్షన్ చేస్తున్నట్లు సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
డోర్ నెం. 1-7-64&65, ట్రంక్‌రోడ్, ఖమ్మం. ఫోన్. 08742-238223, 9346857102

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న రుణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించి యుండలేదు. రుణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారు నగలు ది. 26-09-2024 గురువారం ఉదయం 11.00 గం॥లకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిలకు జమకట్టుకొనబడును. ఎట్టి కారణము చూపకనే వేలమును రద్దు చేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము సొమ్ము రుణ ఖాతాకు జమలయిన తరువాత కూడా బకాయిలు రద్దు కాని యెడల ఆ రుణ గ్రహీతపై చట్ట రీత్యా తగు చర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. మరియు వేలం తదుపరి ఖర్చులు వారి ఖాతాకు వ్రాయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది.

క్ర. సం.	లోన్ నెం.	లోన్ పొందిన తేది	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	నికర తూకం మొత్తం గ్రాములలో
1.	502112067011262	07-06-2023	కుమార్ భూక్యా, Customer No: 5082220, నెం. 3-83, బర్లగూడెం, పొన్నెకల్, కామేపల్లి, Pin : 507210	Gross Weight: 34.8 Net Weight :30.0
2.	502112067017346	22-04-2024	నూనావత్ దేవేందర్, Customer No:6399063 నెం.3-147, బర్లగూడెం, ఖమ్మం.Pin :507210	Gross Weight: 67.30 Net Weight: 60.0
3.	502112067009949	03-04-2023	నూనావత్ దేవేందర్, Customer No:6399063 నెం.3-147, బర్లగూడెం, ఖమ్మం.Pin :507210	Gross Weight: 19.5 Net Weight: 16.5
4.	502112067016985	02-04-2024	నూనావత్ దేవేందర్, Customer No:6399063 నెం.3-147, బర్లగూడెం, ఖమ్మం.Pin :507210	Gross Weight: 9.8 Net Weight: 8.6
5.	502112067013794	17-10-2023	నూనావత్ దేవేందర్, Customer No:6399063 నెం.3-147, బర్లగూడెం, ఖమ్మం.Pin :507210	Gross Weight: 10.3 Net Weight: 9.0
6.	502112067009946	03-04-2023	నూనావత్ దేవేందర్, Customer No:6399063 నెం.3-147, బర్లగూడెం, ఖమ్మం.Pin :507210	Gross Weight: 15.9 Net Weight: 13.5
7.	502112067013138	14-09-2023	నూనావత్ దేవేందర్, Customer No:6399063 నెం.3-147, బర్లగూడెం, ఖమ్మం.Pin :507210	Gross Weight:30.0 Net Weight: 26.2
8.	502112067005776	17-09-2022	శ్రీనివాసరావు వెంగళ, Customer No:7001329 నెం.1-8-74/D, ప్లాట్ నెం.D3, మానస్ శ్రీరామ్‌హైట్స్, జూబ్లీపుర, ఖమ్మం అర్బన్, ఖమ్మం(రూ), Pin :507003	Gross Weight: 36.8 Net Weight: 27.8
9.	502112067006278	10-10-2022	శ్రీనివాసరావు వెంగళ, Customer No:7001329 నెం.1-8-74/D, ప్లాట్ నెం.D3, మానస్ శ్రీరామ్‌హైట్స్, జూబ్లీపుర, ఖమ్మం అర్బన్, ఖమ్మం(రూ), Pin :507003	Gross Weight: 24.4 Net Weight: 19.5

గమనిక :- 1) వేలంలో పాల్గొనదలచినవారు ఆర్.బి.ఐ. నిబంధనల ప్రకారం పాన్ కార్డు మరియు ఫోటో గుర్తింపు కార్డు ఇవ్వవలెను మరియు రూ.10000/-లు దరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) విజయవంతమైన బిడ్డర్ బిడ్ అమౌంట్‌ను వెంటనే చెల్లించవలెను. లేనిచో దరావత్తు సొమ్మును కోల్పోవుదురు.

ప్రదేశం : ఖమ్మం తేది. 19-09-2024 ఇట్లు : బ్రాంచి మేనేజర్

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★ I,MOHAMMED AALE IMRAN BAKSH S/O. MOHAMMED RASOOL BAKSH, R/O. 4-51, MASJID ROAD, LAXMIDEVIPALLY, KOTHAGUDEM, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA-507101. Changed my Minor Daughter's Name From MOHAMMAD FATHIMA THUZZAHRA (OLD NAME) TO MOHAMMED AMREEN FATHIMA (NEW NAME).
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

విద్యార్థులు క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

మధిర: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్, చింతకాని: లచ్చగూడెలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు, ఎర్రుపాలెంలో తహసీల్దార్ ఉషాశారద..

మధిర, సెప్టెంబర్19: విద్యార్థులు క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని మున్సిపల్ కమిషనర్ షఫీఉల్లా అన్నారు. గురువారం స్థానిక టీవీఎం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మధిర మండల స్థాయి ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల క్రీడా పోటీలను మున్సిపల్ కమిషనర్ షఫీఉల్లా, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈవో ప్రభాకర్ ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించడమే కాకుండా భవిష్యత్‌లో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లచ్చగూడెంలో క్రీడాపోటీలు ప్రారంభం

చింతకాని, సెప్టెంబర్19: మండల పరిధిలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పాఠశాల క్రీడాపోటీలను తహసీల్దార్ కూరపాటి అనంతరాజు గురువారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక వికాసానికి, దృఢత్వానికి దోహదం చేస్తాయన్నారు. అనంతరం మండలంలోని ఉన్నత, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్యాంసన్, కాంప్లెక్స్ హెచ్ఎంలు బీవీ శర్మ, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల హెచ్ఎమ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

ఎర్రుపాలెం, సెప్టెంబర్19: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని తహసీల్దార్ ఎం ఉషాశారద అన్నారు. ఎర్రుపాలెం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి పాఠశాలల క్రీడల పోటీలను ఆమె, ఎంఈవో ప్రభాకర్ ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జోనల్‌స్థాయి ఎంపికచేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్‌నాయక్, ఎస్సై పీ వెంకటేష్, హెచ్ఎం జీవీఎన్ రాజు, దండెం సత్యనారాయణరెడ్డి, ఎం జమలయ్య, నాయకులు షేక్ ఇస్మాయిల్, కడియం శ్రీనివాసరావు, గుడేటి బాబురావు, దేవరకొండ రాజీవ్‌గాంధీ, ఏడుకొండలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంసూరులో ప్రారంభమైన క్రీడలు

వేంసూరు, సెప్టెంబర్19: వేంసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి బాల బాలికలకు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభమయ్యాని పాఠశాల పీడీ రవికుమార్, హెచ్ఎఫ్ సుధాకర్‌రెడ్డి కార్యక్రమంలో పీడీలు బొంతు శ్రీనివాసరావు, రాఘవులు, లలిత, పీఈటీ భూపతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏఈఈ ఫలితాల్లో గణేశ్‌రాజు ప్రతిభ

చింతకాని, సెప్టెంబర్ 19: ఇటీవల టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన జెన్‌కో ఫలితాల్లో మండలంలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన సరికోండ సూర్యగణేశ్‌రాజు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఏఈఈగా ఎంపికయ్యాడు. సూర్యగణేష్‌రాజు తన మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం పొందడంతో తల్లిదండ్రులు, గ్రామపెద్దలు అభినందించారు. గ్రూప్-1 ఉద్యోగం సాధించడమే తన ధ్యేయమని రాజు తెలిపాడు.

బోర్ నిర్మాణం

వైరాటౌన్, సెప్టెంబర్ 19: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైరాలోని బ్రాహ్మణపల్లి శ్మశానవాటికలో బోర్ నిర్మాణం చేపట్టారు. వైరా గ్రేట్ విజన్, లయన్స్‌క్లబ్ సభ్యుల సహకారంతో పర్మినెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా బోర్ నిర్మాణం చేపట్టినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రిటైర్డ్ అటెండర్ మృతి

ఫకీరయ్య(ఫైల్)

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 19: పట్టణంలోని పాతసెంటర్‌లోగల యూపీఎస్ పాఠశాలలో అటెండర్‌గా పని చేసి రిటైర్డ్ అయిన ఫకీరయ్య (75) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆ యనకు భార్య అచ్చమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతు డి భార్య అచ్చమ్మ అదే పాఠశాలలో అటెండర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. ఈయన మృతిపట్ల పట్ట ణ ప్రముఖులు, పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయు లు సంతాపం తెలిపారు.

గురునాథం మృతి పట్ల వర్తక సంఘం సంతాపం

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 19: ప్రముఖ కమీషన్ వ్యాపారి బాలు గురునాథం మృతి పట్ల వర్తకసంఘం బాధ్యులు సంతాపం వ్యక్తం చేశారు. దిగుమతి శాఖ సభ్యుడైన బాలు గురునాథం అనారోగ్యంతో గురువారం ఉదయం తన స్వగృహంలో మరణించారు. విషయం తెలుసుకున్న చాంబర్ ఆఫ్ కామర్స్ బాధ్యులు చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం, మేళ్లచెరువు వెంకటేశ్వరరావులు మిగతా వ్యాపారులతో కలిసి వెళ్లి గురునాథం భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

బాధితులకు పరామర్శ

కారేపల్లి, సెప్టెంబర్ 19: అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పలువురిని మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ గురువారం పరామర్శించారు. మండల పరిధిలోని విశ్వనాథపల్లిలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, గేట్ కారేపల్లిలో తేళ్ల వెంకటయ్యను పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకిట్యాతండాలో ఇటీవల మృతిచెందిన బిచ్యా సంతాప సభకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇటీవల గోల్డ్ మెడల్ అందుకున్న కళాకారుడు ఆదెర్ల శంకర్‌ను సన్మానించారు. ఆయన వెంట రావూరి శ్రీనివాసరావు, అజ్మీరా వీరన్న, సిద్దంసెట్టి నాగయ్య తదితరులు ఉన్నారు.

'యూడైస్'లో సంపూర్ణ సమాచారం ఉండాలి

- పోర్టల్‌లో విద్యార్థుల సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలి
- విద్యాశాఖ అధికారుల సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీజ

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 19: యూడైస్ పోర్టల్‌లో విద్యాసంస్థల సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ అధికారులకు సూచించారు. యూడైస్ పోర్టల్‌లో సమాచార నమోదుపై విద్యాశాఖ అధికారులతో కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యాసంస్థలకు ప్రభుత్వం నిర్దేశించిన పద్ధతిలో యూడైస్ పోర్టల్‌లో సంపూర్ణ సమాచారం నమోదు చేయాలని సూచించారు. ప్రైవేటు విద్యాసంస్థల బస్సుల డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, పిల్లలు బస్సులో ఉన్నప్పుడు పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో కలిసి డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. 'డ్రైవర్లకు అర్హత గల లైసెన్స్‌లు ఉన్నాయా? లేవా?' అనే అంశాలను తనిఖీ చేయాలని సూచించారు. అలాగే, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి విద్యాసంస్థల్లో టీచర్లు పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలని, ప్రతి నెలా మూడో శనివారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. టీఎల్ఎం ప్రకారం విద్యాబోధన చేయాలని ఆదేశించారు. అలాగే కేజీబీవీలు, జూనియన్ కళాశాలలు, ఆదర్శ పాఠశాలల విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఆదేశించారు. డీఈవో సోమశేఖరశర్మ, డీఎస్సీడీడీ సత్యనారాయణ, టీడబ్ల్యూ డీడీ విజయలక్ష్మి, డీబీసీవో జ్యోతి, ఇతర అధికారులు రాజశేఖర్, రవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ జలాలను తక్షణమే విడుదల చేయాలి

కల్లూరు ఎన్నెస్పీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న నాయకులు, మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 19: సాగర్ జలాలను తక్షణమే విడుదల చేసి అన్నదాతలను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్‌లోగల సీపీఎం కార్యాలయయంలో రైతు సంఘం నాయకుడు తోట పెద్ద వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన రూరల్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్‌కాలువకు గండ్లుపడి దాదాపు 20రోజులు కావస్తున్నా గండ్లు పూడ్చకుండా నిర్లక్ష్యం వైఖరి ప్రదర్శించడం హేయమైన చర్య అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి తక్షణం స్పందించి గండ్లను పూడ్చి వేయించి సాగర్ జలాలను విడుదల చేయించాలన్నారు. నాయకులు పాల్గొన్నారు.

పంటలను కాపాడాలి

పెనుబల్లి, సెప్టెంబర్19: సాగర్‌జలాలు తక్షణమే విడుదల చేసి పంటలను కాపాడాలని సీపీఎం, టీడీపీ ఆధ్వర్యంలో కల్లూరు ఎన్నెస్పీ కార్యాలయం వద్ద రైతులు గురువారం ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన వరి ప్రస్తుతం పొట్టదశలో ఉందని, సాగునీరు లేక ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. అనంతరం సాగర్‌జలాలను విడుదల చేయాలని ఎన్నెస్పీ అధికారులకు, కల్లూరు ఆర్డీవోకు రైతులు వినతిపత్రం అందించారు. టీడీపీ, సీపీఎం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పంటలకు సాగునీటిని విడుదల చేయాలి

కొణిజర్ల, సెప్టెంబర్ 19: అధికారులు కాల్వ గండ్లను పూడ్చివేతలో చేసిన జాప్యం కారణంగా పంటలు ఎండిపోతున్నాయని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ రైతుసంఘం నాయకులతో కలిసి గురువారం మండలంలో ఎండిపోతున్న పంటలను పరిశీలించారు. పంటలకు సాగునీటిని విడుదల చేయాలన్నారు. పోటు ప్రసాద్, దొండపాటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైరా టౌన్..

వైరాటౌన్, సెప్టెంబర్ 19: పంటలకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ వద్ద నిరసన తెలిపారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ.. జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, ఎడమ కాల్వ గండి మరమ్మతులను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

పలువురికి బీఆర్ఎస్ నాయకుల నివాళి

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 19: మండలంలోని ములుగుమాడు గ్రామానికి చెందిన జంగా లాజరు మాణిక్యమ్మ మాతృమూర్తి మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఆమె మృత దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. అదేగ్రామానికి చెందిన తల్లికొండ అంజారావు, శఖునవీడు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు డోరెడ్ల రామయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మధిర ఏఎంసీ మాజీచైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, నాయకులు శీలం కవిత, సూరానేని రామకోటేశ్వరరావు, శ్రీనివాస రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కామిశెట్టి పవన్‌కుమార్, నాగేశ్వరరావు, పుల్లారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు వైద్యపరీక్షలు

పెనుబల్లి, సెప్టెంబర్19: కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ కార్మికులకు ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ ఈవో నందిశెట్టి నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతహి సేవలో భాగంగా కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీవిద్య, ఏఎన్ఎంలు, ఎల్‌డీసీ, గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

పెనుబల్లి, సెప్టెంబర్19: ఎన్నికలు సజావుగా జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎంపీడీవో అన్నపూర్ణ సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు వార్డుల వారీగా ఓటర్ల జాబితా మూసాయిదాపై అభ్యంతరాలు, సలహాలు, సూచనలపై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఆమె కోరారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కూసుమంచిలో..

కూసుమంచి, సెప్టెంబర్ 19: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు తయారు చేసిన ఓటర్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి గురువారం చర్చించారు. సమావేశంలో అన్నీ రాజకీయ పార్టీ నాయకులు ఎంపీఈవో రామచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి: మాట్లాడుతున్న ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి

ఎర్రుపాలెంలో..

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 19: ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో సురేంద్రనాయక్ మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించినసమావేశంలో ఓటర్ల జాబితాపై చర్చించారు. ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లైతే తెలపాలన్నారు. సమావేశంలో ఎంపీవో శ్రీలక్ష్మి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వేంసూరులో..

వేంసూరు, సెప్టెంబర్19: గ్రామ పంచాయతీలో వార్డుల వారీగా ప్రదర్శించిన ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీవో రమాదేవి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ బాబ్జిప్రసాద్, ఎంపీవో రంజిత్‌కుమార్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ముదిగొండలో..

ముదిగొండ, సెప్టెంబర్ 19: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్‌స్వామి రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల ఓటర్ జాబితాను ప్రచురించి అభ్యంతరాలు తెలపాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో వాల్మీకి కిషోర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

'శ్రీచైతన్య'లో విద్యార్థి ఎన్నికలు

ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ శర్మ

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 19: ఖమ్మంలోని శ్రీచైతన్య పాఠశాలలో గురువారం విద్యార్థి ఎన్నికలను నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ.. ఎన్నికలపైనా, ప్రజాస్వామ్య వ్యవస్థపైనా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఓటు ఎలా వేయాలో అనే అంశంపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. తరువాత ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. డీజీఎం చేతన్‌మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాళ్లు శర్మ, నాగప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

3 ను